## టిడిపి, జనసేన నుండి 40 కుటుంబాలు వైసిపిలో చేరిక

గుంతకల్లు, మే 2 ప్రభాతవార్త


కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

మండలంలోని ఎన్. తిమ్మాపురం గ్రామ సర్పంచు కుమారుడు నక్క ఓబులేసు, ఉపసర్పంచు ప్రసాద్, సోమనాథరెడ్డిల ఆధ్వర్యంలో టిడిపి, జనసేననుండి 40 కుటుంబాలు వైసిపిలో చేరాయి. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికి అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని మరోమారు ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు తెలిపారు.

## వైకాపాకే మైనార్టీల మద్దతు

గుత్తి, మే 2 ప్రభాతవార్త


మైనార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మతతత్వ బిజెపితో జతకట్టిన టిడిపికి ఓట్లు వేస్తే ముస్లిం మైనార్టీలు తమ రిజర్వేషన్లను కోల్పోవాల్సి వస్తుందని మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు హుసేన్‌పీరా, మైనుద్దిన్, షఫి, వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫయాజ్, సుంకం రఫి, తదితరులు మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బహింగసభల్లోనే మైనార్టీ రిజర్వేషన్లను ఎత్తివేస్తామని ప్రకటించడం ఆ పార్టీ మతతత్వానికి నిదర్శనమన్నారు. వైసిపి కేటాయించిన రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము వైకాపా ప్రభుత్వానికే మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సికిందర్, ఫయాజ్, బషీరుద్దిన్, దస్తగిరి, అబ్దుల్, డిష్ అన్వర్, వెల్డిడ్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

గుత్తి, మే 2 ప్రభాతవార్త



నోడల్ అధికారి మాట్లాడుతున్న దృశ్యం

ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని ఎన్నికల్ నోడల్ అధికారి రాజ్‌కుమార్ సూచించారు. స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఓటు విలువ తెలుసుకో భవిష్యత్తు కాపాడుకో అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నాయకులు నేహా జిలాన్, శ్రీనివాసులు, ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వైవిఆర్ గెలుపుకు మాదిగలు కృషి చేయాలి

గుంతకల్లు, మే 2 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న కెఎల్ స్వామిదాసుమాదిగ

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి గెలుపు కోసం మాదిగలు కృషి చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కెఎల్ స్వామిదాసుమాదిగ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోసం మాదిగల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. మాదిగలు ఐక్యంగా పనిచేసి వైవిఆర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎంసి సుంకన్నమాదిగ, దబ్బల సుంకన్నమాదిగ, రాజేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## నా స్వాధీనంలో ఉన్న భూమి ఖాళీ చేయమని వేదింపులు

- రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని బాధితుడు వేడుకోలు

పెనుకొండ, మే 2 ప్రభాతవార్త


మాట్లాడుతున్న బాధితుడు

నా స్వాధీనంలో ఉన్న భూమి ఖాళీ చేయమని వేదిస్తున్నారని వీర చిన్నప్ప ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాధితుడు విలేకర్లతో మాట్లాడుతూ.. పెనుకొండ మండలం చిన్నపరెడ్డిపల్లి గ్రామ సర్వే నెంబర్ 786-2లో 1987లో ఇంటి పట్టా ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇంటి వెనకాల ఉన్న ఈ స్థలంలో గడ్డివామి, పశువుల కొట్టం వేసుకున్నామన్నారు. అమ్మవారి పల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి ఆభూమి మాది అని ఖాళీ చేయమని వేదిస్తున్నాడని ఆరోపించారు. వారి భూమి 786-1 సర్వే నెంబర్‌లో ఉందన్నారు. మా అనుభశంలో ఉన్న భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మకం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. పశువులకు రేకుల షెడ్డు వేసుకోవాలని ప్రయత్నిస్తున్న అడ్డు తగులుతూ, దౌర్జన్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో బయోగ్యాస్ ప్లాంట్, టెంకాయ చెట్లు ఉన్నాయని, వారి సర్వే నెంబరు వేరు మాకు ఇచ్చిన సర్వే నెంబర్ వేరన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## పింఛన్ దారులకు తప్పని తిప్పలు

- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

గుడిబండ, మే 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్న పింఛన్ దారులకు బ్యాంకులు చుక్కలు చూపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పింఛన్లు పంపిణీలో చోటు చేసుకున్న పరిణామాలతో ప్రభుత్వం పింఛన్ సొమ్మును లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తోంది. అదునుగా భావించిన బ్యాంకులు బకాయిలు ఉన్న పింఛన్ దారుల ఖాతా నుంచి పింఛన్ సొమ్మును జమా చేసుకుంటున్నారు. పింఛన్ డబ్బులను బకాయిలకు జమా చేసుకోకూడదని నిబంధనలు ఉన్నా బ్యాంకు సిబ్బంది అత్యుత్సాహంతో పింఛన్ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంతో ఆశగా పింఛన్ డబ్బులను తీసుకోవడానికి వెళ్లిన పింఛన్ లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అదే విధంగా కొందరికి ఏ బ్యాంకులో పింఛన్‌డబ్బులు జమ అయ్యాయో తెలియక మండుటెండను సైతం లెక్క చేయకుండా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. పెద్ద సంఖ్యలో సచివాలయసిబ్బంది ఉన్నా కూడా లబ్దిదారులకు పింఛన్లు అందించడంలో విఫలం అవుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లబ్దిదారులకు ఫింఛన్ డబ్బులు అందించాలని పింఛన్ దారులు కోరుతున్నారు.

## పరిటాల కుటుంబం మాట ఇస్తే దానిపై నిలబడుతుంది

- పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- ప్రకాష్‌రెడ్డి మాట తప్పాడు..కాబట్టే ఈస్థితిలో ఉన్నాడు
- వైసీపీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు

రామగిరి, మే 2 ప్రభాతవార్త


పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రిపరిటాల సునీత

పరిటాల కుటుంబం ఏదైనా మాట ఇచ్చే ముందు ఆలోచిస్తుంది. కానీ.,. మాట ఇచ్చాక వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం క్యాంపు కార ఆయలయంలో పరిటాల సునీత సమక్షంలో, అలాగే వెంకటాపురంలో పరిటాల సిద్దార్థ సమక్షంలో మొత్తం 270 కుటుంబాల వారు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి పంచాయితీ నుంచి మాజీ ఎంపిటిసి శేఖర్, ఈశ్వరయ్య, బండి ప్రసాద్, రమణతోపాటు 250 మంది, చెన్నేకొత్తపల్లి మండలం, సుబ్బరాయుడుని పల్లి, గ్రామం నుంచి 10 మంది పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే రామగిరి మండలం నసనకోట ముత్యాలంపల్లి గ్రామాల నుంచి 10 మంది, కనగానపల్లి మండలం, బద్దలాపురం గ్రామం నుంచి ముగ్గురు పరిటాల సిద్దార్థ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. వైసీపీలో తగిన న్యాయం జరగలేదనే అందరూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు అనుచరులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కానీ, గ్రామాల్లో చేయాల్సిన పనులు కానీ ప్రకాష్‌రెడ్డి, చేయలేకపోయారన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చాక వాటిని చేసి చూపిస్తామన్నారు. నమ్మిన వారిని కూడా ప్రకాష్‌రెడ్డి, మోసం చేశారు. కాబట్టే ఈ రోజు ఓటమి అంచుల్లో ఉన్నారని సునీత అన్నారు.

## రాళ్లపల్లిలో వాలెంటీర్లు రాజీనామా..

గుడిబండ, మే 02 ప్రభాతవార్త


రాజీనామా పత్రాన్ని ఎంపిడిఓ బంగారమ్మకు అందజేస్తున్న వాలెంటీర్లు

మండల పరిధి లోని రాళ్లపల్లి గ్రామ పంచాయితీలో పది మంది వాలెంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఓ బంగారమ్మకు అందజేశారు. రాజీమానా చేసినవారిలో రమేష్, నరహరి, ప్రకాష్, జనార్ధన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కరుణాకర్‌గౌడ్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన 10వ వార్డు ఎస్సీ కాలనీలకు చెందిన యువకులు

- ఆహ్వానించిన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త


టీడీపీలోకి చేరిన వారితో ఆ పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

పట్టణంలోని 10వ వార్డు ఎస్సీ కాలనీకు చెందిన 15 మంది యువకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వారికి పార్టీ కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మీనుగ ఓబులేసు, చంద్రశేఖర్, సురేష్, బాబు, వన్నూరుస్వామి, మల్లప్ప, పెన్నయ్య, వర్మ, మనోహర్, అనీల్, చౌడప్ప, వెలిగొండ సిద్ధ, ఎన్నప్ప తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీనుగ పెద్దన్న, గంగన్న, శివ తదితరులు పాల్గొన్నారు. కాగా వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

## బుల్లెట్లు దింపడం కేసులు పెట్టడం మంత్రి ఉషాశ్రీ కు అలవాటు

- ఉమ్మడి కూటమి అభ్యర్థి సవితమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి సవితమ్మ

గోరంట్ల మే 02 ప్రభాతవార్త

బుల్లెట్లు దింపడం కేసులు పెట్టడం మంత్రి ఉషాశ్రీకి కొత్తకాదని టిడి పెనుకొండ కూటమి అభ్యర్థి సవితమ్మ విమర్శించారు. గురువారం గోరంట్ల పట్టణంలోని టిడిపి కార్యలయంలో నాయకులతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మంత్రిఉషాశ్రీచరణ్ అక్రమాలు, అగడాలను గురించి కళ్యాణదుర్గం ప్రజలను అడిగితే చెబుతారని డైలాగులు చెప్పడానికి ఇది సినిమా కాదాని ప్రజాక్షేత్రంలో గత ఐదేళ్ళల్లో చేసిన అభివృద్ధి ఏమి చేశారో చూపించాలని ప్రజలే నర్ణయిస్తారని తీర్పుఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గోరంట్ల మండల ప్రజలు పార్టీలకు అతీతంగా అందరూ పూల వర్షం కురిపించి స్వాగతం పలుకుతున్నారని వచ్చే ది ఎన్‌డియే ఉమ్మడి ప్రభుత్వమని తెలిపా రు. గోరంట్ల మండలం లో అత్యధిక మెజారిటీ వస్తుందన్నారు. తాను అఫిడవిట్‌లో కూడా సరైన ఆధారాలు చూపించానని విమర్శలు చేయడం ముందూ వాస్తవాలు తెలుసుకొ వాలన్నారు. మండలంలో నాకువస్తున్న ప్రజాధరణనను మెజారిటీని చేరికలను మంచిది కాదని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమరెడ్డి, మల్లాపల్లి మహమ్మద్, మాజి జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, నరేష్‌కుమార్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో రెండోసారి వైకాపా జెండా ఎగరనుందా..!

- వైవిఆర్ చరిత్ర తిరగరాయబోతున్నాడా
- నియోజకవర్గం అభివృద్ధి కలసి రానుందా
- పలు సేవా కార్యక్రమాలతో ప్రజాభిమానం పొందిన ఎంఎల్‌ఏ

గుంతకల్లు, మే 2 ప్రభాతవార్త


ఉచిత క్యాంటిన్‌లో పేదలకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

నియోజకవర్గంలో మరోమారు వైకాపా జెండా ఎగరనుందా అంటే అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. సాధారణంగా ఇక్కడ ఒకసారి గెలిచిన వారు మరోమారు గెలవరన్నది ప్రజల నానుడి. అయితే వాటన్నింటిని పటాపంచలు చేస్తూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రెండవ దఫా ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర తిరగరాయనున్నారని పలు సర్వేలు ఇప్పటికే స్పష్టం చేశాయి. ఎప్పటినుండో పెండింగ్‌లో వున్న అనేక పనులను ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించడం కూడా ఆయనకు సానుకూల అంశంగా మారింది.

**ఎమ్మెల్యే చేసిన పలు అభివృద్ధి పనులు :** 17.50 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల, పెనకచెర్ల డ్యాం నుండి గుత్తి పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారంకోసం 170కోట్లుమంజూరు. గుత్తిచెరువు గట్టునుండి నాగసముద్రం వయా వజ్రకరూరువరకు 5కోట్లతో బిటిరోడ్డు. కసాపురంనుండి చెన్నప్ప కొట్టాల మీదుగా అయ్యప్ప ఫైర్‌వర్క్స్ పరిశ్రమ వరకు 4 కోట్లతో బిటి రోడ్డు అంతేకాకుండా పట్టణ చిరకాల స్వప్నమైన ప్రభుత్వాసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు, రైల్వే అధికారులతో చర్చించి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేశారు.

**సొంత నిధులతో పలు సేవా కార్యక్రమాలు :** పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి పక్కన వైఎస్ఆర్, వైవిఆర్ పేరుతో క్యాంటిన్ ఏర్పాటు చేసి 6 రూపాయలకే కడుపు నిండా భోజనం ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు ఆయన సొంతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయన గెలుపుకు సోపానాలుగా మారనున్నాయని చెప్పవచ్చు.

## చేనేతల సంక్షేమాభివృద్ధికి జగన్ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.3,706 కోట్లు

- మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త


కరపత్రాలను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

గడిచిన ఐదేళ్ళలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేనేతల సంక్షేమాభివృద్ధి కోసం 3,706 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆయన బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం నాయకు లతో కలిసి 'ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం..విశ్వ అన్నను గెలిపించుకుందాం' పేరుతో చేనేత కార్మిక సంఘం ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం తరువాత అతిపెద్దదైన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాల్సి బాధ్యతను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతి హామీను అమలు చేసి నేతన్న నేస్తం ద్వారా ఒక్కొక్క చేనేత కార్మికుడికి ఏడాదికి 24వేల ప్రకారం 1.2 లక్షల రూపాయలు అందించారన్నారు. నేతన్న నేస్తం, నేతన్న పెన్షన్ స్కీములు అమలు చేసి రుణ పరపతి, ముడి సరుకులు, పెట్టుబడికి నైపుణ్య శిక్షణ, తయారీ, విక్రయాలకు క్లస్టర్లనుఏర్పాటు, మేలైన మార్కెటింగ్‌కు ఈ-కామర్స్, దిగ్గజాలతోఒప్పందాలు, చేనేతకు కీలకమైన నూలుపోగుల కొనగోలు కోసం జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌డిసి) ఏర్పాటు చేయడంతోపాటు 416 ప్రాథమిక చేనేత కార్మిక సంఘాలకు 250 కోట్లు సాయం అందించారన్నారు. ఉరవకొండకు 320 మంది సభ్యులతో మెగా చేనేత క్లస్టర్‌ను తీసుకురాగా తొలవిడతగా 1.58 కోట్లు వచ్చిందన్నారు. కేశవ్‌కు డబ్బుతోరాజకీయాలుచేయడం, ప్రలోభాలకు గురిచేయడం మాత్రమే తెలుసని ఎద్దేవా చేశారు. మంచి చేసే జగన్మోహన్‌రెడ్డిను మరో మారు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం నాయకులు కొత్తపల్లి హరి, చంగల మహేష్, ఎం.సి.నాగభూషణ, నిమ్మల వెంకటరమణ, మిడతల చంద్రమౌళి, కరూరు వెంకటేష్, బీరే శివ, ఎర్రిస్వామి, కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో భానుడి భగభగలు..!

- అత్యధికంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త


ప్రధాన రోడ్డులో జనసంచారం తక్కువగా ఉన్న దృశ్యం

పట్టణంలో గురువారం 43 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. గత నెల రోజులుగా వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగిపోతుండగా ఉరవకొండ ప్రాంతంలో ప్రతిరోజూ 40 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ వచ్చాయి. ఈక్రమంలో గురువారం ఏకంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం విశేషంగా చెప్పాలి. ఉదయం 8 గంటల నుంచే భానుడు ప్రతాపంచూపాడు. రాత్రి7గంటలైనా ఉష్ణోగ్రతలో పెద్దగామార్పులు కనబడక పోగా వడగాల్పులు వీచాయి. బయట భరించలేని వేడి ఇంట్లో విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరయ్యారు. రోడ్లపైన వ్యాపారాలు చేసుకునే వారు దినసరి కూలీలు తదితరుల పరిస్థితి దయనీయంగా కనిపించింది. రెక్కడితేనే డొక్కాడే సామాన్యులు మండు టెండలోనూ పనులు చేసుకున్నారు. సీతలపాణీయాల దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. ఇదిలా ఉంటే ప్రధాన రాజకీయ పార్టీలు వైఎస్సార్‌సీ తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఎండను లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారాలు, రోడ్ షోలు నిర్వహించారు.

## యథేచ్ఛగా మట్టి తరలింపు

- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

గోరంట్ల మే 02 ప్రభాతవార్త

మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి చెరువులో మట్టిని అక్రమంగా కొంత మంది గుత్తెదారులు తరలిస్తున్న నీటి పారుదల శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్‌లు మట్టిని జెసిబిల సాయంతో తరలిస్తున్నట్లు సంబందిత అధికారులకు చెరువు కింద రైతులు సమీప పోలాలా రైతులు సంబంధిత అధికారులకు ఎంత విన్నవించిన ఏలాంటి ఫలితం లేదు నీటిపారుదల శాఖ అధికారులు చెరువు మట్టిని గత కొంతకాలం నుంచి యధేచ్ఛగా తరలిస్తున్న ఒక్కరోజుకూడా అటువేపు వెల్లి పరిశీలించాన దాఖలాలులేవు అక్రమంగా మట్టిని తరలిస్తున్న చెరువులలో మట్టినే కాక చెరువులకు ఆనుకోని ఉన్న భూములు సైతం గుంతల మయం చేస్తున్నారు. ఇదే విషయాన్ని పత్రిక ప్రతినిధులు నీటిపారుదల అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. గుత్తెదారులు అక్రమంగా మట్టిని తరలించి లక్షలాది ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు. ఉన్నాతాధికారుల ముందు ఏలాంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా పగటిపూటే ట్రాక్టర్‌లు, జెసిపిల సాయంతో మట్టిని తరలిస్తుంటే చుట్టుపక్కల రైతులు లబోదిబోమంటున్నారు. ఈ అక్రమ తరలిపులకు అధికారులు వత్తాసు పలకడంతో వీరి అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పొయిందని ఇప్పటికైనా జిల్లా సంబందిత అధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి తరలింపును ఆపాలని ప్రజలు అర్ధించారు.


అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌లు.

## ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్ల అమరిక కోసం పటిష్ట భద్రత..!

- గతంలో ఎప్పుడూ ఇంతటి పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చూడలేదంటున్న ప్రజలు

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త


ప్రధాన గేట్లను మూసివేసి బయటకు ఏదీ కనబడకుండా గేట్లకు షామియానాలు చుట్టేసిన దృశ్యం

సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్ల అమరిక కోసం అధికారులు గతంలో ఎన్నడూ లేని విధంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, కమాండ్ కంట్రోల్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అక్కడికి రాకపోకలు సాగించడానికి ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రెండు గేట్లు, జూనియర్ కళాశాలకు చెందిన ఒక గేటు ఉంది. ఈక్రమంలోనే ఈనెల 13న జరిగే పోలింగ్ కోసం గురువారం నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో (ఈవీఎం) బ్యాలెట్ పేపర్ల అమరికను చేపట్టారు. ఇందుకోసం కనీవినీ ఎరుగని రీతిలో భద్రత ఏర్పాట్లు చేపట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటుతోపాటు ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన గేట్లను పూర్తిగా మూసివేసి లోపల ఏం జరుగుతుందో బయట ఎవరికీ తెలియరాదని గేట్లకు షామియాలను కప్పేసి ఉంచడం కనిపించింది. కేవలం ఎస్.కె.ప్రభుత్వ పాఠశాల క్రీడామైదానంలోకి వెళ్లే ప్రధాన గేటు గుండానే రాకపోకలు సాగిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుగడానికి వాస్తు ప్రకారం అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇక్కడే స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసినా ఇలాంటి పటిష్ట భద్రత చూడలేదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## పింఛన్ డబ్బుల కోసం కష్టాలు పడుతున్న పండుటాకులు..!

- బ్యాంకుల్లో డబ్బులు డ్రా చేసుకోవడానికి ఎండలో అగచాట్లు


పింఛన్‌దారులతో కిటకిటలాడుతున్న స్టేట్ బ్యాంకు ప్రధాన బ్రాంచీ

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త

సామాజిక భద్రత పింఛన్ డబ్బుల కోసం పండుటాకులు అష్టకష్టాలు పడుతున్నారు. మే నెలకు సంబం ధించి పింఛన్‌ను ప్రభుత్వం లబ్దిదా రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో ఆ డబ్బును డ్రా చేసుకోవడానికి బ్యాంకులవద్ద బారులుతీరి కనిపిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు అతికష్టంమీద బ్యాంకులకు చేరుకొని చుర్రుమనే ఎండలో గంటలపాటు పడిగాపులు పడి బ్యాంకులో డబ్బులను డ్రా చేసుకొని వెళ్లడం కనిపించింది. దీంతో పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్, బజార్ బ్రాంచీ బ్యాంకులు, కెనరా బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు పింఛన్ లబ్దిదారులతో కిటికిటలాడుతూ కనిపించాయి. ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచివద్ద మాత్రమే పింఛన్ లబ్దిదారుల కోసం షామియానా ఏర్పాటుకాగా మిగిలిన బ్యాంకులవద్ద ఎండలో లబ్దిదారులకు నిరీక్షణ తప్పలేదు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తెచ్చిన తంటా తమను ఇబ్బందులపాలు చేస్తోందన్నారు. తాము ఎక్కడుంటే అక్కడికి వాలంటీర్లు పింఛన్ తెచ్చి ఇచ్చేవారిని కోడ్ కారణంగా ఏప్రిల్ నెలలో సచివాలయాలవద్ద పడిగాపులు పడ్డామని ఇప్పుడు బ్యాంకుల్లో డబ్బులు డ్రా చేసుకోవడానికి అవస్థలు పడుతున్నామని అన్నారు. ఎప్పుడెప్పుడు ఈ ఎన్నికలు పూర్తీ అవుతాయోనని వాపోయారు.

## టిడిపి లోకి పలువురు చేరిక

పుట్టపర్తి రూరల్ మే 02 ప్రభాతవార్త


టిడిపిలోకి చేరిన వారితో మాజి మంత్రి పల్లె

మండల పరిధిలోని కొట్టపల్లి గ్రామానికి చెందని పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గురువారం పుట్టపర్తి లోని పల్లె రఘునాథ్ రెడ్డి కార్యాలయంలో కొట్లపల్లి గ్రామనికి చెందిన వాడ కుళ్లాయిరెడ్డి, వెంకట రామిరెడ్డి, బోయ వెంకట నారాయణ, కురాలకుల బాలప్ప, టిడిపిలోకి చేరారు. వీరిని మాజిమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వారికి కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్లపల్లి నాయకులు, టిడిపి యువ నాయకులు కంసల నారాయణస్వామి, మాజి సర్పంచ్ రామసుబ్బారెడ్డి, మాజి ఎంపిటిసి నాగిరెడ్డి, రామయ్య, రామాంజి, నేతమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటి సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ఉషాశ్రీ

గోరంట్ల మే 02 ప్రభాతవార్త


మంత్రి ఉషాశ్రీ కి స్వాగతం పలుకుతున్న నాయకులు

మండల పరిధిలో ని గల కమ్మవారివల్లి పంచాయితీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన బూత్ కమిటీ సమావేశంలో మంత్రి ఉషాశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి ఉషాశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి మరొక్కసారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోడానికి కృషిచేయాలని కోరారు. అలాగే నాయకులు అందరూకలసికట్టుగా ఉండి పంచాయితీ నుండి మెజారిటీ తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మణిశివశంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సినియర్ నాయకులు వీరనారాయణారెడ్డి, కొత్త వెంకటరంగారెడ్డి, అంగడి నారాయణరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, నరసింహరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, రాజారెడ్డి, రాజశేకర్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, దాసరి నరసిహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

